తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

పేజీలు : 08 | బుధవారం 08 అక్టోబర్ 2025

Follow :

## రైతులకు ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్




**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 7 (జనం సాక్షి) :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు.మంగళవారం గద్వాలలోని ఐడిఓసి సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఖరీఫ్ పంటకు సంబంధించి నవంబర్ మొదటి వారం నుంచి రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 8వ తేదీ నుంచి జిల్లాలో మొత్తం 84 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద తూకాలు, ధాన్యం తేమను నిర్ధారించే యంత్రాలు, గన్ని సంచుల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. గత సీజన్లో కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని సంచుల కొరత, ఇతర ఇబ్బందుల వలన చాలా మంది రైతులు 15 రోజులకు పైగా తమ ధాన్యాన్ని విక్రయించేందుకు కేంద్రాల వద్ద వేచి ఉండాల్సి వచ్చిందని గుర్తుచేస్తూ, గత సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఈ దఫా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మందస్తుగా కేంద్రాల వద్ద తగు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. రైతులు తాము పండించిన ధాన్యం తేమ లేకుండా కల్లాల వద్దే సరిగ్గా ఆరబెట్టుకొని వచ్చేలా సంబంధిత వ్యవసాయ అధికారులు సూచించాలన్నారు. కేంద్రాల వద్దకు దాన్యాన్ని తీసుకువచ్చే ముందు సంబంధిత ఏఈఓలు ధ్రువీకరించి ఇచ్చిన స్లిప్స్ ఆధారంగా కేంద్రాల నిర్వహకులు ధాన్యాన్ని సేకరించాల్సి ఉంటుందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సమీపంలోని మిల్లులకు చేరవేయడానికి అవసరమైన హమాలీలు, వాహనాల కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.ధాన్యం సేకరణ బాధ్యతలను ఆయా గ్రామాల్లోని మహిళా సంఘాల సభ్యులకు అప్పగించడంతో వారు మాత్రమే నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలన్నారు.కేంద్రాల వద్ద వారు కాకుండా ఇతరులు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మహిళా సంఘాల సభ్యులకు కొనుగోలు కేంద్రాల ద్వారా మంచి కమిషన్ వస్తున్నందున వారు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఈసారి రూ.69 పెంచిన నేపథ్యంలో, సన్నబియ్యానికి క్వింటాలుకు రూ. 2,389/- తో పాటు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే మామూలు బియ్యానికి క్వింటాలకు మద్దతు ధర రూ. 2,369/- ఇస్తుండడంతో ఈ సీజన్లో జిల్లాలో 2.97 లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్దేశించినట్లు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏ సమస్య వచ్చిన సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తారన్నారు. సంబంధిత ఉన్నతాధికారులు తరచూ కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లి తనిఖీలు చేయాలని, ధాన్యం కొనుగోలు విషయంలో నిబంధనలు ఉల్లంఘించే కేంద్రాల ఇన్చార్జిలపై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల, కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, మార్కెటింగ్ అధికారిని పుష్పమ్మ, డిఆర్డిఏ ఏపీడి శ్రీనివాస్, శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## సత్తాచాటిన విద్యార్థులు

### జిల్లా నుండి 8మంది విద్యార్థులు క్రీడా పాఠశాలకు ఎంపిక కావడం అభినందనీయం

### అదనపు కలెక్టర్లు దేవ సహాయం, అమరేందర్



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 7 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లాలోని పలు మండలాల ప్రాంతాలకు చెందిన 8 మంది విద్యార్థులు ప్రతిభ కనబరచి క్రీడా పాఠశాలలో ప్రవేశానికి ఎంపిక కావడం అభినందనీయమని అదనపు కలెక్టర్లు అమరేందర్ దేవ సహాయం లు అన్నారు.మంగళవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ దేవ సహాయం చాంబర్లు జిల్లా నుంచి క్రీడా పాఠశాలకు ఎంపికైన ఎనిమిది మంది విద్యార్థినీ విద్యార్థులను ప్రశంసాపత్రాలు, శాలువలతో అదనపు కలెక్టర్లు సన్మానించారు. ఈసందర్భంగా వారు విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు చదువతో పాటు క్రీడలలో నైపుణ్యవంతులుగా తీర్చిదిద్ది, రాష్ట్ర స్థాయిలో రాణించే విధంగా శిక్షణలు ఇచ్చి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు.జిల్లా నుంచి క్రీడా పాఠశాలలకు ఎంపి కయిన 08 మంది బాలబాలికలు (అనగా 6 మంది బాలురు మరియు 2 మంది బాలికలు )రాష్ట్రంలో గల తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలు అయిన హాకీంపేట తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ నందు 1) బోజగని ప్రణీత్, 2) పూజారి అరుణ్, 3) సింగగల్ల వైష్ణవి, 4) చిక్కోడ్ర ఓంకార్, 5) రథ్లావత్ మనోజ్ రాథోడ్, 6) మాండ్ల జ్ఞానేశ్వర్, కరీంనగర్ రీజినల్ స్ 1) కద్దం జాన్వి మెహ్రా, అదిలాబాద్ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ నందు 1) రథ్లావత్ విగేంధర్ నాయక్, 4వ తరగతిలో ప్రవేశాలకు ఎంపికైన ఎనిమిది మంది విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సీతారాం నాయక్, డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్, కృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మద్దూరు ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

### జిహాదీ తాజుద్దీన్, యాసీన్‌లను వెంటనే అరెస్ట్ చేయాలి

### లేకపోతే సీఎం ఇంటిని, డీజీపీ ఆఫీస్ ముట్టడిస్తాం

### ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్7(జనం సాక్షి) :** మద్దూరు మండ లంలో ఇస్లామిక్ ఉగ్రవాదుల అరాచకాలకు ఒక గిరిజన యువకుడు వారి బాధలు భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నాను అని సూసైడ్ నోట్ రాసిన ఘటనపై నియోజకవర్గ ఎమ్మెల్యే గా సి ఎం రేవంత్ రెడ్డి స్పందించి సమగ్ర విచారణ జరిపి నీజాలను నిగ్గు తేల్చాలని బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కళ్యాణ నాయక్ డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామా జీ తో కలిసిమంగళవా రం నారాయణపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు మద్దూరు మండల కేంద్రం లో ఇస్లామిక్ వాదులు అరాచ కాలు సృష్టిస్తున్నారని అన్నారు.అందుకు తాజొద్దీన్,యాసిన్ అనే వారు వ్యాపా రం నిర్వహిస్తు అపులు ఇస్తా మని ఎరవేస్తూ అమాయక వ్యక్తులను వలలో వేసుకుం టున్నారని అన్నారు.వాటి వలలో చిక్కి అప్పు ఇవ్వకుంయ డానే అప్పు ఇచ్చినట్లు సంతకాలు చేయించుకుని డబ్బుల కోసం వేదిస్తు వారితో బంగారం నాణేలు ఉన్నాయి అక్కడి నుంచి తీసుకువస్తే మీకు కొన్ని నాజరానగా ఇస్తామని ఆశ చూపి నాఖిలి నాణేలు ఇస్తు మోసం చేస్తూనే వారిని చిత్రహింసలకు గురి చేస్తూ న్నట్లు తెలిపారు. మతం మారాలని మీతో పాటు మీ కుటుంబ సభ్యులంతా మతం మారాలని వత్తిడి చేస్తున్నార నీ మతం మారితే పాకిస్తాన్ నుంచి వచ్చే డబ్బులతో మీకు నెలకు 2 లక్షల వరకు ఇస్తామని వలవెస్తు మరోపక్క హిస్తు పట్లావాత్ రమేష్ సూసైడ్ నోట్ రాస్తూ కనిపించకుండా పోయాడని తెలిపారు ఇదివరకు రాంచంద్రప్ప వారి వత్తిడితో మృతి చెందాడని పేర్కొన్నారనితెలిపారు. రాంచంద్రప్ప,తాజొడ్డిన్ ఫోన్లను సీజ్ చేసి పరిశీలిస్తే వాస్తవాలు బయట పడతాయని సూసైడ్ నోట్ లో తెలిపాడని అన్నారు. అయి నప్పటికీ ఇప్పటి వరకు పోలీ సులు ఎలాంటి విచారణ చేయడం లేదని అన్నారు.

సమగ్ర విచారణ జరిపి వాస్త వాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.ఇస్లామిక్ ఉగ్రవాద చర్యలు శృతి మించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. తాజాడ్డిన్,యాసిన్ కాంగ్రెస్ నాయకులతో అంటగాగు తున్న ఆరోపణలు ఉన్నాయ ని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా ముఖ్యమంత్రి తన నియోజక వర్గంలో జరుగు తున్న ఇలాంటి దారుణాలను పోలీసులచే అరికట్టి నిజాలను నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.లేకపోతే సిఎం ఇంటిని డిజిపి ఆఫీస్ ను ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,మాజీ అధ్యక్షుడు పి.శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శులు లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్,తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలకార్మికుల రెస్క్యూ ఆపరేషన్



**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 7 (జనం సాక్షి) :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రెస్క్యూ ఆపరేషన్ లో భాగంగా కే.టి. దొడ్డి మండలం లోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ సభ్యులు, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో అందించబడుతున్న మధ్యాన్న భోజనంలో ఆహార నాణ్యత, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పాలో కాలేదని తప్పనిసరిగా మెనూ ఫాలో కావాలని తెలిపారు. పాఠశాలలో డ్రాపౌట్స్ నిష్పత్తి 7:24 గా ఉంది, ఉపాధ్యాయుల కొరత ఉందని తెల్సుకున్నారు.ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.కే.టి. దొడ్డి మండల పరిధిలో పొలాలలో పనిచేస్తున్న నలుగురు బాల కార్మికులను గుర్తించి, సంబంధిత పాఠశాలలో చేర్పించారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వి. రాజేందర్, బి. శ్రీనివాసులు,డి.లక్ష్మణ స్వామి, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు ప్రకాష్, కళావతి, చైల్డ్ లైన్ ఆఫీసర్ పాల్గొన్నారు.

## మొండిచింతలో రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని ధర్నా



**చేర్యాల అక్టోబర్ 07 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణంలోని సిద్దిపేట రోడ్డు కు మొండి చింతకాలనీ వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆ కాలనీవాసులు సోమవారం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. వారికి సిపిఐ (ఎం) మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు తుమ్మలపల్లి అనిల్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేర్యాల కొత్త బస్టాండ్ కు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న మొండిచింత కాలనీ వాసులకు తమ అవసరాల కోసం సిద్దిపేట, జనగామ ,చేర్యాల పట్టణాల కు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నడవలేని పరిస్థితుల్లో రోడ్డుపై నిలబడితే బస్సులు ఆపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సిద్దిపేట-జనగామ డిపో మేనేజర్ లు స్పందించి బస్సు ఆగేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి సత్త చాటాలి

- ఎం.పి.టి.సి. జెడ్.పి.టి.సి. లా ఇంచార్జ్ అయ్యగారి ప్రభాకర్



**ఖిల్లా ఘనపురం , అక్టోబర్ 7,(జనంసాక్షి) :** ఖిల్లా ఘనపురం రాబోవు స్థానిక ఎన్నికలలో బిజెపి పార్టీ అన్ని ఎం.పి.టి.సి. స్థానాలను కైవసం చేసుకుంటుంది అని మంగళవారం స్థానిక ఓ కల్యాణ మండపం లో బిజెప పార్టీ మండల అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎం.పి.టి.సి. జడ్పీటీసీ స్థానానికి పోటీ చేయుటకు సన్నాహాక సమావేశం లో జెడ్. పి.టి.సి.ఎం.పి.టి.సి. లా ఇంచార్జ్ అయ్యగారి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నాయకులకు దిశా నిర్దేశం చేశారు, అనంతరం ఆయన మండల స్థాయి ముఖ్య నాయకుల సమావేశం మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తరపున బరిలో ఉండబోతున్న అభ్యర్థులను నాయకులు కార్య కర్త లు వెన్నంటే ఉంటూ అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచెయ్యాలని ఆయన అన్నారు , ఈ కార్యక్రమం లో మండల ఎం పి. టి. సి. ఇంచార్జ్ ఎ. సీతారాములు, మండల అధ్యక్షులు బుచ్చి బాబు గౌడ్, జిల్లా నాయకులు రవినాయక్, డి. సత్య నారాయణ, నవీన్ రెడ్డి వి. విక్రమ్ అశన్న ,శివ శంకర్, గోపాల్ రెడ్డి, ఎం. రాజు, ఈదమ్మ ,గోపి ముదిరాజ్ , సాయి నాథ్, రాములు చక్రవర్తి ,చెన్నయ్య, సాగర్ , పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై బీఆర్ఎస్ సమావేశం

**రాజాపూర్, అక్టోబర్ 7(జనంసాక్షి) :** మాజీ మంత్రి డా లక్ష్మారెడ్డి మంగళ వారం తిరుమలాహిల్స్ లో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం లో, రాజాపూర్ మండల గ్రామల బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొని, మాజీ మంత్రి లక్ష్మారెడ్డితో ముఖాముఖి చర్చ లో స్థానిక సంస్థల అభ్యర్థుల ఎంపికపై, ఎన్నికల్లో గెలుపు కోసం అందరు కలసికట్టుగా పనిచేయాలని లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఉన్న కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకొని, అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, మండల స్థాయి నాయకులు గ్రామాల్లో ఉన్న గ్రామస్థాయి కార్యకర్తల సలహాలు, అభిప్రాయాలు తీసుకొని ఎన్నికల్లో ముందుకు పోవాలని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, అభిమన్యు రెడ్డి, మహిపాల్ రెడ్డి, మోహన్ నాయక్, శ్రీశైలం యాదవ్, రమేష్, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# కౌలు రైతుకు మిగిలింది కన్నీళ్లే

- 20. ఎకరాల వరి సాగు నీటి పాలు
- పెట్టు బడికి 3.50 లక్ష ఖర్చు
- అప్పు తెచ్చి పంట సాగుచేసిన
- రైతు మహమ్మద్ తస్లీమ్



**చిలప్ చేడ్, అక్టోబర్ 07 (జనంసాక్షి) :** గత 15 రోజుల క్రితం కురిసిన భారీ వర్షల కారణంగా మంజీరా నదిలో భారీగా నీటి ప్రవహించడంతో ముంపుకు గురైన వరి పంటలు చిలప్ చేడ్ మండలంలోని బండపోతుగల్ గ్రామనికి చెందిన కౌలు రైతు మహమ్మద్ తస్లీమ్ అనే రైతు బండపోతుగల్ గ్రామానికి చెందిన ఒక రైతు పొలం కౌలుకు తీసుకొగా. పక్కన ఉన్న ఫైజాబాద్ గ్రామానికి చెందిన ఒక రైతు పొలం కౌలుకు తీసుకొని మొత్తం కౌలుకు 21 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని అందులో వరి పంట సాగు చేయగా గత 15 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా మంజీర నది నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో 15 రోజులుగా నీటిలో ముంపుకు గురైన 21 ఎకరాల వరిపంట.పంట సాగుకొరకు తను వడ్డీకి అప్పు తెచ్చి ఖర్చు చేశాను 21 ఎకరాల వరి పంట సాగుకు నాకు పెట్టుబడి కి ఖర్చు సుమారుగా 3.5లక్ష రూపాయలు పెట్టు బడికి ఖర్చయిందని రైతు ఆవేదన చెందుతున్నాడు 21 ఎకరాల వరి పంట నీట మునిగి తీవ్రంగ నష్టం వాటిలిందని తను పెట్టుబడికి తెచ్చిన 3.5 లక్ష రూపాయలకు మిత్తి కూడా కట్టలేని స్థితిలో పంట నష్టం వాటిలిందని రాష్ట్ర ప్రభుత్వం తనకు పంట నష్టం ద్వారా తనను గుర్తించి తగిన సహాయం అందించేలా ప్రభుత్వ అధికార యంత్రాంగం తనను ఆదుకోవాలని రైతు ఆవేదన చెందుతున్నాడు మండల వ్యవసాయ అధికారులు వచ్చి ముంపుకుగురైన పంటలను రాసుకోవడం జరిగింది కావున రాష్ట్ర ప్రభుత్వం మండలంలో పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి వారికీ తక్షణమే ఒక్క ఎకరాకు 30,వేల చొప్పున పంట నష్టపరిహారం అందించాలని రైతు మహమ్మద్ అస్లీమ్ అన్నారు.ప్రభుత్వం స్పందించి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయ గ్రామాల రైతులు అన్నారు.

# మక్తల్‌లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**మక్తల్, అక్టోబర్ 07 (జనంసాక్షి) :** ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు మక్తల్ లో ఘనంగా నిర్వహించారు. వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం మక్తల్ పట్టణంలో వాల్మీకి బోయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో వాల్మీకి మహర్షి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయం ఆవరణలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆదికవి వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనందరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సామాన్య వ్యక్తిగా బోయవానిగా జీవితం గడిపి సప్తర్షుల భోదనలతో మహర్షిగా మారి ఆదికావ్యం రామాయణం అనే మహాగ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడని ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని అన్నారు. మానవ జీవన విధానాన్ని తెలియజెప్పిన మహనీయులు వాల్మీకి మహర్షి అని అన్నారు. రామాయణ గ్రంథం ద్వారా మానవ జీవన విధానం, మనుషుల మధ్య అనుబంధాలను తెలియజేయడమే కాకుండా లోక కళ్యాణం దేశం కోసం పాటుపడాలని తెలియజేసిన గొప్ప వ్యక్తి వాల్మీకిమహర్షి అని అన్నారు. వాల్మీకి మహర్షి జీవితం రామాయణ మహా గ్రంథం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అనుసరణీయమని ఆయన పేర్కొన్నారు. వాల్మీకి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఆయన వారసులుగా వాల్మీకి బోయలు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ సంక్షేమ సంఘం నాయకులు బి.ఆంజనేయులు సూర్య, బోయ రవికుమార్, బి శ్రీనివాసులు, బి.గోపాలం, పెద్దబోయ చిన్న నర్సిములు, హన్మంతు, కత్తెపల్లి రాములు, చిన్న కొండయ్య, చిన్న వెంకటేష్, బోయ వెంకటేష్, పెద్ద బోయ శ్యామయ్య, బోయ నరసింహ,బోయ సాయి బాబా, బి. కురుమయ్య, చిన్న కుర్మయ్య, ఆనంద్, బోయ కత్తె పల్లి రాజు, గుడిసె ఆంజనేయులు ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి జీవితం..అందరికీ ఆదర్శం

- ఇతిహాసాల్లో మొదటిది రామాయణం
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 7(జనంసాక్షి):** వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,అదనపు కలెక్టర్ నగేష్ బీసీ సంక్షేమ శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచం ఉన్నంత వరకు రామాయణ, వాల్మీకి చరిత్ర ఉంటుందని, ఇతిహాసాల్లో మొదటిది రామాయణమని వాల్మీకి మహర్షి చూపిన బాటన ప్రతి ఒక్కరూ నడిచి నీతి నిజాయితీతో జీవించాలన్నారు.మానవతా విలువలను, ఉన్నతమైన అంశాలను రామాయణం అడుగడుగునా మనకు బోధిస్తుందని, అటువంటి గొప్ప కావ్యాన్ని రచించిన మహర్షి వాల్మీకి జయంతిని జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూము, ఓట్ల లెక్కింపుకు కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 7 (జనంసాక్షి):** ఎంపిటిసి, జడ్పిటిసి , సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో మెదక్ లోని గురుకుల పాఠశాల /జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ మంగళ వారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూములు భద్రత, సీసీ కెమెరా, పోలీస్ బందోబస్తు ,ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంపై ఆయన ఆరా తీశారు. ఎన్నికల సమయంలో ఎటువంటి లోపాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, లెక్కింపు రూముల్లో విద్యుత్, లైటింగ్, భద్రత వంటి అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల అధికారుల అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాలు కల్పనపై ధ్రువీకరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జెడ్పీ సీఈవో ఎల్లయ్య,మెదక్ ఆర్డీవో రమాదేవి, ఉన్నారు.



## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**నర్వ అక్టోబర్ 7(జనంసాక్షి):** నర్వ మండల కేంద్రంలో వాల్మీకి జయంతి వేడుకలు సందర్భంగా,బోయలు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈపూజా కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, మాజీ వైఎస్ ఎంపిపి వీణావతి శంకర్ వాల్మీకి జిల్లా ఉపాధ్యక్షుడు గద్దం నరసింహ బిసి ఐక్యవేదిక మండల అధ్యక్షులు సుధీర్ వాల్మీకి మండల అధ్యక్షులు కావాలి అయ్యన్న పాతర్చేడ్ మాజీ సర్పంచ్ నరసింహ,తిమ్మక్కల చిన్న అయ్యన్న కల్వల ఆంజనేయులు దండు అజయ్ పాత చెడు వాల్మీకి గ్రామ అధ్యక్షులు రాము మండల వాల్మీకి ప్రచార కార్యదర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక



**మాగనూర్ అక్టోబర్ 7 (జనంసాక్షి):** మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి నాయకత్వం ను బలపరుస్తూ కెసిఆర్ పైన అభిమానం తో మండల కేంద్రంనికి చెందిన ప్రముఖ వ్యాపారవేత గారెలు అశోక్ గౌడ్ రాధికా దంపతులు మంగళవారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు, వారితోపాటు సీనియర్ నాయకులు ఐడీస్ మారెప్ప గౌడ్, బింగి తాయప్ప, మంగలి గోపాల్, గౌడ్ లను గులాబీ కాండువకప్పి సాధారణంగా ఆహ్వానించారు, ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు డిజిల్ సాయిబాన్న, పూల రాములు, పల్లె మారెప్ప, లక్ష్మణ్, వాకిటి రాజు, ఆడివప్ప, గజపతి,ఎగునూర్. వెంకటేష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలి ఒరిజినల్ ప్లాట్ కాగితలు మిస్సింగ్



**కల్వకుర్తి అక్టోబర్ 07 (జనంసాక్షి) :** జడ్చర్ల నుండి కల్వకుర్తి కి బస్సులో వస్తుండగా కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని చారకొండ మండలం జూపల్లి గ్రామానికి చెందిన బాతుక అనిత భర్త బాతుక సతీష్ వారికి సంబంధించిన ఒరిజినల్ ప్లాట్ కాగితా లు మిస్ అయినట్టు బాతుక అనిత తెలిపారు. వివరాలకు వెళితే బతుక అనిత భర్త బతక సతీష్ 2024 సంవత్సరం డిసెంబర్ నెల 12వ తేదీ రోజున 121 గజాల ప్లాటును మహమ్మద్ మిస్కిన్ బాబా తండ్రి కీర్తి శేషులు మహమ్మద్ యూసుఫ్ గ్రామం బాదేపల్లి మండలం జడ్చర్ల వారి దగ్గర కొను గోలు చేయడం జరిగింది. వీరు చాలా రోజులు అవుతుంది అని ప్లాట్ కాగితాలు తీసు కొని జడ్చర్లలో ఉన్న ప్లాట్ దగ్గరికి వెళ్లి చూసుకొని కల్వకుర్తి కి బస్సు లో తిరిగి వస్తుండగా ప్లాట్ కాగితాలు మిస్ అయినట్లు వాళ్ళు తెలిపారు. ఎవరికైనా దొరికినట్లయితే కింద నెంబర్లకు 7675817346,9951363595 ఫోన్ చేయాల్సిందిగా కోరారు.

## ఆర్ఎంపి డాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

- ఎన్.హెచ్.ఆర్.సి లో న్యాయవాది రవీంద్రనాథ్ ఫిర్యాదు



**జడ్చర్ల, అక్టోబర్ 7 (జనంసాక్షి):** మండల పరిధిలోని కుర్వపల్లి గ్రామానికి చెందిన బాలుడు వరుణ్ తేజ (11) మరణానికి కారణ మైన ఆర్.ఎం.పి డాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని జడ్చర్ల పట్ట ణానికి చెందిన న్యాయవాది పెద్దింటి రవీంద్రనాథ్ ఎన్.హెచ్.ఆర్.సి, జాతీయ బాలల హక్కుల కమిషన్ లో ఆన్ లైన్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఆర్ఎంపీ డాక్టర్ శ్రీశైలం ఇచ్చిన ఇంజక్షన్ వికటించి వరుణ్ తేజ మృతి చెందడంపై యువ న్యాయవాది పెద్దింటి రవీంద్రనాథ్ తీవ్రంగా పరిగణిస్తూ మంగళవారం ఈ ఘటనపై జాతీయ బాలల హక్కుల సంఘం, మానవ హక్కుల సంఘంలో ఫిర్యాదు చేశారు. సరైన సర్టిఫికెట్స్, వైద్య పరిజ్ఞానం లేకుండా ఆర్ఎంపీలు డాక్టర్ల పేరుతో గ్రామాల్లో అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని వారిపై తక్షణమే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని, గ్రామాలలో వైద్యం నిర్వహిస్తున్న వారికి సరైన అనుమతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు సంబం ధించిన నియమ నిబంధనలు పగడ్బద్దంగా అమలయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకో ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆర్.ఎం.పి శ్రీశైలం నిర్లక్ష్యానికి మరణించిన వరుణ్ తేజ కుటుంబానికి న్యాయం చేసి వారి కుటుంబానికి నష్టపరిహారం అందించాలని కోరారు.

## సీజేఐ బిఆర్ గవాయ్ పై దాడికి నిరసిస్తూ న్యాయవాదుల నిరసన



**సంగారెడ్డి టౌన్ అక్టోబర్ 7 (జనంసాక్షి):** సుప్రీంకోర్టులో సీజేఐ బిఆర్ గవాయ్ పై న్యాయవాది రాకేష్ కిషోర్ దాడికి యత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ సంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదుల ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ముందు మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భ ంగా సీనియర్ న్యాయవాదులు ఆర్. శ్రీనివాస్, పి. రామారావు, డి. నారాయణ, ఎస్. కృష్ణ, బి. దర్శన్, జి. సుభాష్ చందర్, ఎల్. ఉదయ్, నిజాముద్దీన్ రషీద్, శ్రీను నాయక్, బి. లక్ష్మి లు మాట్లాడుతూ సిజెఐపై దాడి భారత రాజ్యాంగంపై, న్యాయవ్యవస్థపై, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా చూడాలన్నారు. దేశంలో లౌకికత్వాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడ డంలో భారత రాజ్యాంగం పెట్టని గోడల ఉందని, దానిని ధ్వంసం చేయడానికి సనాతన ధర్మం పేరుతో కొన్ని దుష్ట శక్తులు ప్రయత్నిస్తు న్నాయని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి న్యాయ వాదులు ముందు వరుసలో ఉండాలని పిలుపునిచ్చారు. దాడికి యత్నించిన న్యాయ వాది రాకేష్ కిషోర్ పై ఎఫ్ ఐ ఆర్ రిజిస్టర్ చేసి, జీవితంలో తిరిగి నల్లకోటు వేసుకొని, దేశంలో ఏ కోర్టులో కూడా వాదించకుండా ఆయన బార్ కౌన్సిల్ సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఘటనపై క్షుణ్ణంగా దర్యాప్తు చేసి నిందితుడు ఆయన వెనుక ఎవరైనా వ్యక్తులు ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .రాజ్యాంగం ముద్దు- మనువాదం వద్దు, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం, న్యాయ వ్యవస్థ పై దాడిని ఖండించాలి అని నినదించారు. ఈ కార్యక్రమంలో న్యా యవాదులు బి.రత్నాకర్, సంజీవయ్య, జి. పెంటయ్య, కటకం రాములు, పి. యాదయ్య, అపర్ణ, విజయదుర్గ, కే సుభాష్ చందర్, సింధుజ, చందర్ నాయక్, సుమిత్ర పాల్గొన్నారు.

## వైభవంగా రామాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

### భక్తులకు అన్నప్రసాద పంపిణీ



**నాగర్ కర్నూల్, అక్టోబర్ 7 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి దేవాలయంలో ఆశ్వయుజ మాసం పౌర్ణమి సందర్భంగా మంగళవారం నాడు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు 8మంది దంపతులతో సామూహికంగా భక్తులచే శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వ్రతాలు చేయడంతో భక్తులకు కోరిన కోరికలు మరియు వారికి దారిద్ర్యం తొలగి, అష్ట ఐశ్వర్యాలు సిరి సంపదలు సిద్ధిస్తాయని, విశేషంగా పుణ్య ఫలితం భక్తులకు అందుతుందని రామాలయం ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ అన్నారు. ఆలయంలో ప్రతి నెల పౌర్ణమి రోజు వ్రతాలు భక్తులచే నిర్వహిస్తున్నారనీ అన్నారు. భగవంతుని అనుగ్రహం సూక్ష్మ మార్గంలో పొందుటకు, దోష నివారణ జరుగుటకు తమకు తోచిన విధంగా తమ శక్త్యానుసారం, పూజలు, వ్రతాలు నిర్వహించడంతో భగవంతుని ప్రసన్నం చేసుకొని వారి ఆపదలు తొలగి, కోరికలు నెరవేర్చే విధంగా స్వామి అనుగ్రహిస్తాడని ఆయన తెలిపారు. ఆలయ ఆవరణలోని శివాలయంలో పరమ శివుని భక్తులు దర్శించుకున్నారు. రామాలయ అన్నప్రసాద కమిటీ వారికి సామూహికంగా అన్నప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. నిత్య విష్ణు సహస్రనామ పారాయణ కమిటీ సభ్యులు, సాయి భక్తులు స్వామి వారిని కీర్తిస్తూ కీర్తనలు భజనలు చేశారు. భక్తులకు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. రామాలయ అన్నప్రసాద కమిటీ వారిచే ఏర్పాటు చేసిన సామూహిక భోజనాలలో 325మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ సభ్యులు కందడై జయలక్ష్మి, కందడై శ్రీనివాస చార్యులు, కరుణశ్రీ, అర్థం రవీందర్, టి.మల్లేష్, నందకిశోర్, రమాదేవి,రత్నమాల, శారద, నారాయణ, శివ, నరసింహ గౌడ్, సాయిభక్తులు, నిత్య విష్ణు సహస్ర పారాయణం కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ కోచ్ ను నియమించాలి

- డివైఎస్ఓ ఖాసిం బేగ్‌కు వినతి పత్రం

**సంగారెడ్డి టౌన్ అక్టోబర్ 7 (జనంసాక్షి):** సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని స్విమ్మింగ్ పుల్‌లో స్విమ్మింగ్ కోచ్ లేక స్విమ్మర్స్ ఇబ్బందులకు గురవుతున్నారని మంగళవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ డి ఎస్ ఏ కార్యాలయంలో డివైఎస్ఓ కాసిం బేగ్ కు పేరెంట్స్ వినతి పత్రం అందజేశారు. రాజీవ్ పార్క్ పక్కన గల స్విమ్మింగ్ పూల్ లో ప్రతిరోజూ అనేకమంది విద్యార్థులు, యువకులు ఈత నేర్చుకోవడానికి వస్తుంటారని, ప్రస్తుతం శిక్షణ ఇచ్చే కోచ్ లేకపోవడంతో వారికి సరైన మార్గదర్శకత్వం అందడం లేదని పేరెంట్స్ ఆవేదన వ్యక్తం చేశారు. స్విమ్మింగ్ క్రీడలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న స్విమర్స్ ఇక్కడ ప్రతిరోజు ప్రాక్టీస్ చేస్తున్నారని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే అనుభవజ్ఞుడైన కోచ్ అవసరమని అన్నారు.ఈ నేపథ్యంలో వెంటనే అర్హత కలిగిన స్విమ్మింగ్ కోచ్ ను నియమించి, క్రీడాకారుల భవిష్యత్తుకు ఉపయోగపడేలా వెంటనే చర్యలు తీసుకోవాలని డి.వై.ఎస్.ఓ ఖాసిం బేగ్ ను కోరారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెంటనే నియమించే విధంగా చర్యలు తీసుకుంటామని సానుకూలంగా స్పందించిన కాసిం బేగ్.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ మహమ్మద్ సిద్దీఖ్, మహమ్మద్ పర్వేజ్, పంతులు హరి శర్మ, మసూద్ ఇంతియాజ్ అహ్మద్ ఖాన్ ,మహమ్మద్ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.



## భవాని మందిరంలో ఘనంగా సామూహిక కుంకుమార్చన



**సదాశివపేట అక్టోబర్ 7(జనంసాక్షి):** పట్టణంలోని శ్రీ భవాని మందిరంలో పౌర్ణమి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవసార క్షత్రియ సమాజ్ ఆలయ కమిటీ అధ్యక్షులు వాదోని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం, 111 మంది క్షత్రియ సమాజ్ మహిళలతో అమ్మవారికి సామూహిక కుంకుమార్చన చేశారు. అనంతరం భక్తులందరికీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. పూజా కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింత సాయినాథ్ లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భావసర క్షత్రియ సమాజం సభ్యులు అర్జున్ రావు, శ్రీనివాస్ ,పతంగి రాజు, లండలి త్రయంబక్, ఎం తులసీదాస్, ఏం సంజయ్, హరికుమార్ ,లక్ష్మీకాంత్ ,నగేష్, రమేష్, గోవర్ధన్, దయానంద్, సాయి,నాయకులు శంకర్ గౌడ్ శ్రీధర్ రెడ్డి, గందిగే రాజు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్‌ను కలిసిన ఇప్పపల్లి నర్సింలు




**సంగారెడ్డి, అక్టోబర్ 7 (జనంసాక్షి):** హైదరాబాద్ పోలీస్ కమిషనర్, అదనపు డిజిపి గా నియమితులైన సజ్జనార్ ను వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, సూర్యోదయ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఇప్పపల్లి నర్సింలు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో కమిషనర్ కలిసి ఘనంగా సత్కరించి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టినందుకు అలాగే దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట నాయకులు విరూపాక్షి, నాగరాజు, శివకుమార్ , నవీన్ రామోజీ ఉన్నారు.

## ఆదికవి వాల్మీకి మహర్షికి జయంతి వేడుకలు



**న్యాల్ కల్, అక్టోబర్ 07, (జనంసాక్షి):** రామాయణ మహాకావ్యంతో ధర్మ మార్గాన్ని చూపించిన ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ముదిరాజ్ సంఘం, వాల్మీకి మహారాజ్ భక్తుల ఆధ్వర్యంలో వేడుకను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని రాజోళ, ఖలీల్ పూర్, న్యాల్ కల్, చాల్కి, రాఘవపూర్, ముంగి, టేకూర్, తదితర గ్రామాల్లో ఆదికవికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం శ్రేణులు, భక్తులు సత్యనారాయణ, శివరాజ్, రాజు, అశోక్, శివకుమార్, రమేష్, వైద్యనాథ్, అశోక్ కుమార్, మాణిక్యప్ప, అనిల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## తుల్జాభవాని మాతను దర్శినానికి పాదయాత్ర



**న్యాల్ కల్, అక్టోబర్ 07, (జనంసాక్షి) :** మహారాష్ట్రలోని ప్రఖ్యాత సుప్రసిద్ధ క్షేత్రం శ్రీ తుల్జాభవాని మాతను దర్శించుకునేందుకు భక్తులు పాదయాత్రగా తరలి వెళ్లారు. మండల కేంద్రమైన న్యాల్ కల్, అత్నూర్, రాజోళ, రత్నాపూర్, మల్గి, డప్పూర్ తదితర గ్రామాలకు చెందిన వందలాది భక్తులు పాదయాత్రగా తరలివెళ్లి మంగళవారం మధ్యాహ్నం దేవిని దర్శించుకున్నారు. 4/5 రోజుల పాటు దాదాపు 200/220 కిలో మీటర్ల మేర పాదయాత్రగా వెళ్లి తుల్జా భవాని మాతను దర్శించుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు, యువ భక్తులు, తరలి వెళ్తున్నారు.

## బీఆర్ఎస్ నాయకుడు కృష్ణారెడ్డి బీజేపీలో చేరిక



**న్యాల్ కల్, అక్టోబర్ 07, (జనంసాక్షి) :** మండలంలోని గంగ్వార్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి బీజేపీలో చేరారు. మాజీ ఎంపీ బీబీ పాటిల్, మండల పార్టీ అధ్యక్షుడు గంగువార్ మల్లేష్ ఆధ్వర్యంలో ఇటీవల బీఆర్ఎస్ పార్టీని వీడి భాజపాలో చేరారు. ఈ మేరకు మండల పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానని పార్టీలో చేరిన నాయకుడు కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



రాయికోడు గ్రామాలలో పవిత్ర కావ్యం రామాయణాన్ని రచించిన ఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని



శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



వాల్మీకి చరిత్ర చిరస్మరణీయం అని ప్రపంచం ఉన్నంతవరకు రామాయణం వాల్మీకి చరిత్ర ఉంటుందని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి.అమరేందర్ అన్నారు.




ఖిల్లా ఘనాపురం మండల కేంద్రంలోని స్థానిక ప్రయాణికుల ప్రాంగణంలో మంగళవరం వాల్మీకి జయంతి సందర్భంగా అయినా చిత్ర పటానికి పూలమాల వేసి



మహబూబ్ నగర్ బ్యూరో : ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "మహర్షి వాల్మీకి మన దేశానికి ఆదర్శప్రాయమైన కవి, ఆధ్యాత్మిక గురువుగా నిలిచారు.



మహబూబ్ నగర్ బ్యూరో : రామాయణం రచించిన ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.

## వాల్మీకి మహర్షి జీవితం అందరికి ఆదర్శం

### డీఎస్పీ నల్లపు లింగయ్య



**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 7(జనంసాక్షి):** ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని నారాయణ పేట డిఎస్పీ లింగయ్య అన్నారు.మంగళవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి జయంతి సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పోలీసు అధికారులు సిబ్బంది పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి, బోయవాణిగా జీవితం గడిపి, సప్తర్షుల బోధనలతో మహర్షిగా మారి ఆదికావ్యం రామాయణం అనే అమరగ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి గారు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాత అని అన్నారు.కృషి, నిబద్ధత ఉంటే మనుషులు ఋషులవుతారు, మహాపురుషుల వుతారు దీనికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహ,ఎస్ బి ఎస్సై నరేష్,ఆర్ ఎస్సై లు శివ శంకర్, శిరీష,డి పి ఓ సూపర్డెంట్ శంకర్ లాల్, స్టాఫ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన కౌన్సిలర్ మహేష్



**జడ్చర్ల, అక్టోబర్ 7 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట 2వ వార్డుకు చెందిన నెత్తి సుధాకర్ (44) అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందడంతో విషయం తెలిసిన వార్డు కౌన్సిలర్ బుక్క మహేష్ మంగళవారం నెత్తి సుదాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం సుధాకర్ అంతక్రియల నిమిత్తం 5 వేల రూపాయలను కుటుంబ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రమేష్ యాదవ్, సుధాకర్, వెంకటయ్య, శ్రీను, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

**మల్దకల్ అక్టోబర్ 7 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కేంద్రంలోనిఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మహర్షి వాల్మీకి చిత్రపటానికి ఎంపిడిఓ అంజనేయరెడ్డి చేతుల మీదుగా పూలదండ వేసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యంపీఓ రాజశేఖర్,సూపర్డెంట్ పెద్ద నరసన్న,సీనియర్ అసిస్టెంట్ సూర్యప్రకాష్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ జి.తిరుపతిరెడ్డి, గ్రామపంచాయతీ బిల్లుకలెక్టర్ నూరు పాషా తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు పక్షపాటు లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలి

**కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 07(జనంసాక్షి):** మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల కొరకు ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించుటలో అధికారుల విధులు చాలా కీలకమని, చిన్న పొరపాటుకు అవకాశం ఇవ్వొద్దని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఎన్నికలు నిర్వహణలో రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలు, మార్గదర్శకాల పై సమగ్రమైన అవగాహన కలిగివుండాలని సూచించారు. ఎన్నికల విధులు చాలా కీలకమని, చిన్న పొరపాటుకు తవులేకుండా పకడ్బందీగా నిర్వహించుటకై అధికారులు కార్యోన్ముఖులు కావాలని స్పష్టం చేశారు. ఎన్నికల విధులు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల సంఘం నిబంధనలు మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆమె స్పష్టం చేశారు. ఎన్నికల విధులు నిర్వహణపై హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఏదేని సందేహాలు



ఉంటే శిక్షణా కార్యక్రమంలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్స్ ఎన్నికల నిర్వహణ, ప్రిసైడింగ్ అధికారుల విధుల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఓ పార్థసారథి, మాస్టర్ ట్రైనర్ బాలు యాదవ్, ఇతర ఎన్నికల శిక్షణ పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలి

- **తహసిల్దార్ దిలీప్ నాయక్, ఎంపీడీఓ శ్రీనివాస్**
- **చేర్యాలలో రాజకీయ పార్టీల నాయకుల సమావేశం**



**చేర్యాల అక్టోబర్ 07(జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని చేర్యాల తహసీల్దార్ దిలీప్ నాయక్, ఎంపీడీఓ చిలుముల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గుర్తింపు పొందిన పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నియమావళిపై ప్రతీ గ్రామంలో ఆయా రాజకీయ పార్టీలకు చెందిన కనీసం ఒక్కో కార్యకర్తకైనా అవగాహన కలిగించాలన్నారు. ప్రభుత్వ భవనాలు, ఆస్తులపై రాజకీయ ప్రచారాలకు సంబంధించి ఎలాంటి రాతలు రాయకూడదని, పోస్టర్లు అతికించరాదన్నారు. ప్రైవేట్ భవనాలపై సైతం ఏమైనా పోస్టర్లు అతికిస్తే సంబంధిత యజమానుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎన్నికలకు సంబంధించి పోటీ చేసే అభ్యర్థులకు ఎలాంటి సందేహాలున్నా సంబంధిత అధికారులను అడిగితే తెలియజేస్తారన్నారు. ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా ప్రశాంతవాతావరణంలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు అభ్యర్థులు సహకరించేలా ఆయా పార్టీల నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విజయ్ కుమార్, రాజకీయ పార్టీల నాయకులు అందే అశోక్, కొమ్ము రవి, బూరుగు సురేష్ గౌడ్, పెడుతల ఎల్లారెడ్డి, ముంజే మల్లేశం, కొంగరి వెంకట్ మావో, బండకింది అరుణ్ కుమార్, వడ్లకొండ సంజీవులు, బైరగోని భాను గౌడ్, కాశెట్టి పాండు, ఈరి భూమయ్య, ముస్త్యల యాదగిరి, నంగి కనకయ్య, గూడెపు మహేష్, గూడెపు సుదర్శన్, ఎండీ. కలీం, అరుట్ల వినీత్, తదితరులు పాల్గొన్నారు.

# విలేకరుల సమస్యల పరిష్కారానికి కృషి

- **బినూతన అధ్యక్షుడు దండు రాము**



**మాగనూర్ అక్టోబర్ 7 (జనంసాక్షి):** మండల విలేకరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దండు రాము అన్నారు. మంగళవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఆవరణలో మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీని ఏక గ్రివంగా ఎన్నుకున్నారు.ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా రాజు (సాక్షి),నూతన అధ్యక్షులుగా దండు రాము (నమస్తే తెలంగాణ) , ప్రధాన కార్యదర్శి గా..పి. సురేష్ (ఆంధ్రప్రభ) , కార్యదర్శిగా శివ (దిశ) ఉపాధ్యక్షు లుగా సగరం రాజు(ప్రజాపక్షం), గొల్ల నరేష్ (నవ తెలంగాణ), కోశాధికారిగాశ్రీనివాస్(ప్రజాజ్యోతి), సలహాదారుడుగా చంద్రశేఖర్ గౌడ్( మన తెలంగాణ), కార్యవర్గ సభ్యులుగా ప్రహ్లాద్ రెడ్డి, నాగేష్,రమేష్ గౌడ్, కథలప్ప, ఆంజనేయులు, అశోక్ , భాస్కర్ తో పాటు ఎన్నుకున్నారు.

# ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థినికి సన్మానం



**మక్తల్, అక్టోబర్ 07 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీట్ సాధించిన డి. నందిని ను బ్రిలియంట్ హైస్కూల్ మక్తల్ పాఠశాల సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రిన్సిపల్ సుజిత మాట్లాడుతూ 2021-22 విద్యా సంవత్సరంలో బ్రిలియంట్ స్కూల్లో టెన్త్ పూర్తి చేసుకున్నట్టు తెలిపారు. నందిని మంచి ప్రజ్ఞశాలని, క్రమశిక్షణ కలిగిన విద్యతోనే నీట్ యూజీ పరీక్షలలో 455 మార్కులు సాధించి మెడికల్ సీట్ సాధించుకున్నందుకు అభినందిస్తూ శాలువా, మెమెంటోతో సత్కరించారు. విద్యార్థినిని ప్రోత్సహిస్తూ ముందు చదువులు చదివిస్తున్న నందిని తల్లి దండ్రులను శాలువాతో సన్మానించారు. ఎంబిబిఎస్ లో శ్రద్ధతో చదివి, వైద్యురాలిగా విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



**ఉర్కొండ అక్టోబర్ 7 , (జనంసాక్షి):** మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు సందర్భంగా మంగళవారం రొజు ఉర్కొండ మండల కేంద్రంలో మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బిజెపి రాష్ట్ర నేత ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరయ్యారు.

# వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**అచ్చంపేట అక్టోబర్ 7 (జనంసాక్షి) :** వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆ సంఘం డివిజన్ నాయకులు తిరుపతయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాల్మీకి బోయలు రాజకీయ, ఆర్థిక రంగాలలో అభివృద్ధిని సాధించేందుకు ఐక్యంగా ముందుకెళ్లాలన్నారు. వాల్మీకి బోయల ఎస్టీ రిజర్వేషన్ ను అమలు చేసుకునేందుకు చైతన్యమై పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. అచ్చంపేట వాల్మీకి సంఘం నాయకులు తిరుపతయ్య, శ్రీనివాసులు, బాలయ్య, పాండు, లక్ష్మీనారాయణ, రామనాథం, ఖాజా, శంకర్, మల్లేష్, శాంత కుమార్, పర్వతాలు, మధు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన నవరాత్రి వేడుకలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని దూల్ పేట అంబా భవానీ మందిరంలో ఎస్ ఎస్ కే సమాజ్ ఆధ్వర్యం లో మంగళవారం దేవీ నవ రాత్రి వేడుకలు ఘనంగా ముగిశాయి.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాలబాలికల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పూజారి సీతారాం దీక్షిత్ ను సమాజం పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

# నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆఫీసులో వాల్మీకి మహర్షి జయంతి



**నాగర్ కర్నూల్, అక్టోబర్ 7(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆఫీస్ నందు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ చే సంస్కృత సాహిత్యంలో ఆదికవి రామాయణ మహాకావ్యాన్ని లిఖించిన జ్ఞాన నిధి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ ఆఫీసు నందు జిల్లా ఎస్పీ చే పూల దండ వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు మరియు ఎస్ బి సి ఐ కనకయ్య డి సి ఆర్ బి సి ఐ ఉపేందర్ రావు, సి సి ఎస్ సి ఐ శంకర్, అలాగే ఎస్ పి సి సి బాలరాజు, ఏవో పాటు దాదాపుగా 50 మంది పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఈనెల 9నుండి జెడ్పిటీసీ, ఎంపీటీసీల దరఖాస్తుల స్వీకరణ

**- మండల ఎన్నికల అధికారి గూడెం శ్రీనివాస్**



**న్యాల్ కల్, అక్టోబర్ 7, (జనంసాక్షి) :** జిల్లా ఎన్నికల అధికారి ఆదేశం మేరకు ఈనెల 9 నుండి జెడ్పిటీసీ, ఎంపీటీసీల ఎన్నికల్లో పోటీ చేసేందుకు దరఖాస్తులను స్వీకరించినున్నట్లు మండల ఎంపీడీఓ, ఎన్నికల అధికారి గూడెం శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జి తహసిల్దార్ రాజిరెడ్డి, రాంచందర్, ఎంపీఓ సౌజన్య, వివిధ శాఖలకు చెందిన అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. నామినేషన్ దాఖలు చేయనున్న కేంద్రాలను పరిశీలించారు. పోటీ చేయనున్న ఎంపీటీసీ దరఖాస్తులను న్యాల్ కల్ లోని రైతు వేదిక, జెడ్పిటీసీ కోసం పోటీ చేయనున్న అభ్యర్థులు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించినట్టు తెలిపారు. ఈనెల 9, గురువారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించినున్నట్లు ప్రకటించారు. ఆసక్తిగల అభ్యర్థులు ఎన్నికల నియమావళి ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## రేణుకా ఎల్లమ్మ దేవిని దర్శించుకున్న భక్తులు



**న్యాల్ కల్, అక్టోబర్ 07, (జనంసాక్షి) :** న్యాల్ కల్ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. విజయదశమి, నవరాత్రి ఉత్సవాల అనంతరం వచ్చే పౌర్ణమి పర్వదినాన్ని భక్తులు ప్రత్యేకంగా దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. మంగళవారం పౌర్ణమి పర్వదినం శుభ సందర్భంగా న్యాల్ కల్, గుంజేటి, ముంగి, మిర్జాపూర్ (ఎన్), టేకూర్, రుక్మాపూర్, తదితర గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. న్యాల్ కల్ - ముంగి ప్రధాన రోడ్డు, గ్రామ శివారులోని ఓ ఎత్తయిన గుట్టపై ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మను దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. ప్రత్యేక పూజలు చేసి. ఆలయం చుట్టు ప్రదక్షణలు చేశారు. ఆలయ నిర్వాహక భక్తుడు విఠల్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

## ఘనంగా పోషణ మాస మహోత్సవాలు



**చేర్యాల అక్టోబర్ 07, (జనంసాక్షి) :** చేర్యాల మండలం చిట్యాల గ్రామంలో పోషణ మాస ఉత్సవంలో భాగంగా ఆకునూరు సెక్టార్ లో పోషణ మాసం జరుపుకున్నారు. ఈసందర్భంగా సిడిపిఓ రమాదేవి మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలకు,ఆరోగ్యంగాఉండడానికి పోషణ పట్ల తగు సలహాలు సూచనలు చేశారు. అలాగే గర్భిణీ పోషణ లోపం గురించి, బిడ్డకు ముర్రిపాల ప్రాముఖ్యత గురించి బాలింత దశలో తీసుకోవలసిన జాగ్రత్తలు కిషోర్ బాలికలను రక్తహీనత గురించి బరువు తక్కువ ఉన్న పిల్లల పోషణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ స్టాఫ్, గర్భిణీలు బాలింతలు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## డాక్టర్ మాతంగి రవి బాబు కి నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డు 2025



**చిన్న శంకరం పేట అక్టోబర్ 7(జనంసాక్షి):** ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ప్రఖ్యాత సంస్థ అయిన ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ (AICF) వారు అందించే ప్రతిష్టాత్మక నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డ్ 2025 తెలంగాణ మోడల్ స్కూల్, చేగుంట, మెదక్ జిల్లాలో పనిచేస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు డాక్టర్ మాతంగి రవిబాబుకి వరించింది. ఈ అవార్డును నిన్న రవీంద్ర భారతి లో జరిగిన ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో అందుకున్నారు. అవార్డు అందుకోవటం పట్ల కళాశాల ప్రిన్సిపల్ చంద్రకళ మరియు ఉపాధ్యాయ బృందం అనిత, ప్రవంతి, స్వప్న, జైషీలా, హిమబిందు, అరుణ, జానకి, స్వాతి, రజిని, గౌరీ, శివ కుమార్, ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్, నరసింహ చారి, జానకి రామ్, సంజీవ్ కుమార్, మోహన్, రమేష్, రాములు, మధు, అజయ్, పోతన్ డాక్టర్ మాతంగి రవి బాబు కి అభినందలు తెలియజేశారు.

## రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో అలయ్ బలయ్

**సంగారెడ్డి, అక్టోబర్ 7 (జనంసాక్షి):** రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా ఆత్మీయ అలయ్ బలయ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పోత్తిరెడ్డిపల్లి చౌరస్తా విద్యానగర్ కాలనీ రోడ్ నంబర్ 3లోని కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి వీరశైవ లింగాయత్ లింగ బలిజ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ స్కోర్ చైర్మన్ పట్లోళ్ల సంగమేశ్వర్ , ప్రముఖ న్యాయవాది, ఆధ్యాత్మికవేత్త శివ వీరా రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీరశైవ లింగాయత్ లింగ బలిజల ఆధ్వర్యంలో ఆత్మీయ అలయ్ బలయ్ నిర్వహించడం జరిగిందన్నారు. దసరా పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒకరినొకరు కలుసుకోవడం ద్వారా ఆత్మీయ బంధం ఏర్పడుతుందని తెలిపారు. 12వ శతాబ్దంలో బసవేశ్వరుడు లింగధారుణం స్వీకరించిన వారందరూ లింగాయతులని అప్పుడే స్పష్టం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సెంట్రల్ మెంబర్ శివకుమార్, ప్రధాన కార్యదర్శి దినేష్ పాటిల్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అనిల్, మేడిపల్లి సర్పంచ్ ప్రవీణ్, ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు శివచరణ్, సంగారెడ్డి జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు ధనంజయ, అధ్యక్షుడు పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్, కోశాధికారి గోపు రాజు, ఉపకోశాధికారి శివకుమార్, ఉపాధ్యక్షులు రాజేశ్వర్, భరతప్ప ముఖ్య సలహా దారులు శివకుమార్ అడ్వకేట్, సంగమేశ్వర్ అడ్వకేట్, పాల్గొన్నారు.



## ఎన్నికలను పారదర్శకంగా సజావుగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 7 (జనంసాక్షి):** ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా నిర్వహించడంలో పి. ఒ లు, ఎ.పి. ఒ లదే కీలక పాత్ర ఉంటుందని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రిసైడింగ్, సహాయ పోలింగ్ సిబ్బందికి సోమవారం నుండి అన్ని మండలాల్లో పోలింగ్ నిర్వహణ పై మాస్టర్ ట్రైనర్ ల ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.అందులో భాగంగా మంగళవారం వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల)లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించడంలో పి ఒ లు ఎ.పి. ఒ లది కీలకపాత్ర ఉంటుందని, అందువల్ల మాస్టర్ ట్రైనర్ చెప్పే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకొని సిద్ధం కావాలని సూచించారు.ఎన్నికల నిర్వహణలో ప్రతిదీ ఎన్నికల నిబంధన ప్రకారమే నడుచుకోవాలని, స్వంత నిర్ణయాలు అమలు చేయడానికి వీలు లేదన్నారు.అందువల్ల నిబంధనలు చదువుకొని అర్థం చేసుకోవాలని, అణువంత అనుమానం ఉన్న మాస్టర్ ట్రైనర్ లకు అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు.బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలకు నిబంధనలు అర్థం చేసుకొని పాటించడమే కాకుండా బ్యాలెట్ బాక్స్ తెరవడం, మూయడం పాటించాల్సిన అంశాలను ప్రాక్టీస్ చేసుకోవాలని సూచించారు.ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసీల్దార్ రమేష్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్ లు శ్రీనివాస్, పి. ఒ లు, ఎ పి. ఒ లు పాల్గొన్నారు.



## పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడి పై ఏఐవైఎఫ్ నిరసన




**వనపర్తి టౌన్ అక్టోబర్ 7 (జనంసాక్షి):** వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌక్ లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ఇన్చార్జి రమేష్, జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ మాట్లాడారు. అమెరికా ప్రేరేపణతో పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడి దుర్మార్గమన్నారు. పిల్లలు వృద్ధులు ఎందరో ప్రాణాలు కోల్పోయారని ఇజ్రాయిల్ దాడిని అమెరికా విధానాన్ని ప్రపంచం ఖండించాలన్నారు. యుద్ధం ఆపాలని ప్రపంచశాంతి వర్ధిల్లాలని, అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని నినాదాలు చేశారు. ఇజ్రాయిల్ యుద్ధం ఆపకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ శ్రీనివాసులు మహమ్మద్ ఎండి నదీమ్ వంశీ లక్ష్మీనారాయణ బాలిమియా పాల్గొన్నారు.

## శ్రీపురం వాసికి గోల్డ్ మెడల్

**నాగర్ కర్నూల్, అక్టోబర్ 7 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ మండలం శ్రీపురం గ్రామానికి చెందిన యాదయ్య, దేవమ్మ దంపతుల కుమారుడు నరేష్ నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ, వాటన్నింటినీ దాటుకుంటూ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యను పూర్తి చేసి, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డిగ్రీ పూర్తి చేసి, హైదరాబాద్ సెంట్రల్ విశ్వవిద్యాలయం వరకు తన విద్యను కొనసాగించాడు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో తెలుగు సాహిత్యంలో పీజీ 9.71 తో పూర్తి చేసి ప్రాచీన తెలుగు సాహిత్యం విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన నరేష్. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ,డాక్టర్ కృష్ణ ఎల్లా (భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్) మరియు వైస్ ఛాన్సలర్ బిజె రావు మొదలగు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ విజయానికి గాను గ్రామ పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇంకా ముందు ముందు గ్రామ పేరు ప్రతిష్టలను పైకి తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## దేశానికి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించిన మహనీయుడు వాల్మీకి


- అదనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యా నాయక్



**వనపర్తి బ్యూరో అక్టోబర్ 7 (జనంసాక్షి):** దేశానికి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని కొనియాడారు. మహాకవి వాల్మీకి హిందూ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని.. రామాయణం ద్వారా సమాజానికి అనేక విలువలను అందించారన్నారు.ప్రపంచం ఉన్నంత వరకు రామాయణ, వాల్మీకి చరిత్ర ఉంటుందని, ఇతిహాసాల్లో మొదటిది రామాయణమని చెప్పారు. మహనీయుల జీవితాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలన్నారు.కలెక్టరేట్ ఏవో భాను ప్రకాష్, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, వాల్మీకి సంఘం నాయకులు, ఇతర ప్రజాసంఘాల నాయకులు, పాల్గొన్నారు.

## పిఆర్ఎల్ కాలువలో పడి వ్యక్తి ఆత్మహత్య

**రేవల్లి, అక్టోబర్ 07 (జనంసాక్షి):** రేవల్లి మండల కేంద్రానికి చెందిన సలీం పాష తండ్రి అబ్బుల్ పాష, వయసు 33 సంవత్సరాలు. సలీం పాష ఆదివారం నుండి కనిపించకుండా పోవడం తో, కుటుంబసభ్యులు అతని కోసం వెతుకుతుండగా, మంగళవారం రేవల్లి శివారు లోని పిఆర్ఎల్ కాలువలో నీటిపై తేలి చనిపోయి కనిపించాడు. సలీం అన్న జహంగీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు రేవల్లి మండల ఎస్సై రజిత తెలిపారు.



# రామాయణ మహాకావ్యంతో ధర్మ మార్గాన్ని చూపిన మహనీయులు వాల్మీకి

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
- నీతి మార్గంలో నడవడమే వాల్మీకి మహర్షి కి మనం ఇచ్చే నిజమైన నివాళి
- మహర్షి వాల్మీకి జీవితం ప్రతి మనిషిలో మార్పుకు ప్రేరణ




**వనపర్తి క్రైమ్ అక్టోబర్ 7 (జనంసాక్షి):** సంస్కృత సాహిత్యంలో అత్యంత ప్రసిద్ధ కవి, రామాయణం మహాకావ్య రచయిత "ఆదికవి" వాల్మీకి మహర్షి అని, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మనిషి జీవనానికి మార్గదర్శక గ్రంథమని, ఆయన చూపిన సత్యం, ధర్మం, కర్తవ్య మార్గాలు నేటి సమాజానికి కూడా ప్రేరణ కలిగిస్తాయని మహర్షి వాల్మీకి తొలుత దొంగగా జీవనం సాగించి నప్పటికీ, తన గురువు బోధనల ద్వారా ప్రేరణ పొంది,పశ్చాత్తాపంతో సద్గుణ మార్గం వైపు మళ్లారు. ఆత్మశోధన ద్వారా మహానుభావుడిగా మారి, మనం దరికీ ఆదర్శప్రాయమైన రామాయణం అనే గ్రంథాన్ని రచించారని అన్నారు. మన మనసు మారితే ఎవరైనా మహానుభావులుగా ఎదగగలరని,తెలిపారు. ఆయన చూపిన సత్యం, ధర్మం, నీతి మార్గాల్లో నడుచుకుంటూ సమాజానికి సేవ చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.నీతి మార్గంలో నడవడమే వాల్మీకి మహర్షి కి మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఏ ఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరావు, కార్యాలయం ఏవో, సునందన, స్పెషల్ బ్రాంచ్ సీఐ,నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పల నాయుడు, శ్రీనివాస్ ,జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

**ప్రతి కేసులోనూ నిందితులకు శిక్ష పడేలా కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ కృషి చేయాలి : జిల్లా ఎస్పీ:** కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్ష పడేలా చేయడం ద్వారా ప్రజలకు పోలీసుశాఖపై మరింత గౌరవం, నమ్మకం పెరుగుతుందని జిల్లా ఎస్పి రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం జిల్లాపోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులు,కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ లతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కోర్టు కేసుల్లో నిందుతులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, ఇందుకు అనుగుణంగా కేసులు పెండింగులో లేకుండా చూసుకోవాలని అన్నారు. కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనదని, ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి కేసు పూర్తయ్యేంతవరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన రుజువులు, పత్రాలు, సాక్షుల వాగ్మూలంను కోర్టుకు సమర్పించడంలో కోర్టు పోలీసు అధికారులు వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని సూచించారు. సాక్షులను,బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని, బాధితులకు,సాక్షులకు కేసుకు సంబంధించిన విషయాలలో అవగాహన కల్పించాలని అన్నారు. కోర్టు సమాచారం ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత ఎస్సై లకు తెలియజేయాలని, అన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసుల పరిష్కారానికి సంబంధించి పలువురు కోర్టు కానిస్టేబుళ్లను అడిగి కేసుల పురోగతిపై సూచనలు చేశారు. కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులు, నాన్ బెయిలబుల్ వారెంట్స్,( ఎన్ బి డబ్ల్యూ) సమన్స్ సమీక్షించి త్వరగా నాన్ బెయిలబుల్ వారెంట్స్ కోర్టులో హాజరుపరి చి ఎన్ బి డబ్ల్యు లను పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

# "కథలపోటీలో కడవేర్గు విద్యార్థుల ప్రతిభ"



**చేర్యాల అక్టోబర్ 07 (జనంసాక్షి) :** పెందోట బాలసాహిత్య పీఠం నిర్వహిం చిన సిద్దిపేట జిల్లాస్థాయి 'బాలకథల పోటీ 2025' పోటీలో ప్రతిభ కనబరచి న కడవేర్గు ఉన్నత పాఠశాల విద్యార్థులు రాయారపు పావని, మడికొండ శ్రీవిద్య, కందుల శ్రవణ్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజమణి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. కడవేర్గు పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థిని పావని వ్రాసిన ' రైతు గొప్పతనం' కథ ద్వితీయ స్థానం పొంది నగదు, ఆరవ తరగతి విద్యార్థిని శ్రీవిద్య 'తీరిన చదువు కోరిక ' కథ ప్రోత్సా హక బహుమతి పొంది నగదు బహుమతికి ఎంపికవడమేకాక మరో విద్యార్థి కందుల శ్రవణ్ కథ 'ముగ్గురు స్నేహితులు' సాధారణ ప్రచురణకు ఎంపికఅ యినట్లు బాలసాహిత్య పీఠం వ్యవస్థాపకులు పెందోట వెంకటేశ్వర్లు సమాచా రం అందించారని హెచ్ఎం తెలిపారు. విద్యార్థులచే కథలను వ్రాయించి ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయులు గుర్జపల్లి తిరుమల కాంతికృష్ణ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.ఎస్.చంద్రశేఖర్ రావు, జి.కృష్ణమూర్తి, కే.రమేష్ ,పి.లింగాచారి,పి. రామకృష్ణ, కే.మమత, సాజిదాబేగం, ఎన్.అరుణ, బి.ప్రీతి, సిఆర్ పి రవీందర్ పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ భవాని మాత ఊరేగింపు

- హాజరైన టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సదాశివపేట అక్టోబర్ 7 (జనంసాక్షి):** పట్టణంలోని రజకకేరి పెద్దమ్మ గుడి భవాని మాత ఊరేగింపు మంగళవారం జిటిఆర్ డెవలపర్స్ డైరెక్టర్ గారెల తుల్జారాం ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం జిటిఆర్ దంపతుల ఆధ్వర్యంలో ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ,భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకిలో ప్రతిష్ఠించారు.ఈ కార్యక్రమంలో టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిటిఆర్ డెవలపర్స్ అధినేత తుల్జారాం TGIIC చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి,స్థానిక నాయకులను శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు చాట్ల సిద్దన్న,నాయకులు కోడూరి శరత్, రాయిపాడు రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి, బిట్ల ప్రేమ్, ఆలయ అధ్యక్షుడు పంచలింగాల హనుమాన్, ఆలయ కమిటీ సభ్యులు తుకారం, గోవర్ధన్, మహిళలు, యువతి ,యువకులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల చేతుల మీదుగా ఘన సన్మానమందుకున్న డి నారాయణ




**వనపర్తి బ్యూరో అక్టోబర్ 7 (జనంసాక్షి):** బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచంద్ర రావు ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ హాజరయ్యారు, ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డి.నారాయణ ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలకు ముందు వాల్మీకి బోయ కులస్తులకు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలని, లేని పక్షంలో స్థానిక సంస్థలు మున్సిపల్ ఎన్నికల్లో వాల్మీకుల చేతుల్లో కాంగ్రెస్ పార్టీకి ఘోరపరాభవంతప్పదని హెచ్చరించారు.

# నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 7 (జనంసాక్షి):** గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని గంజిపేట వార్డు నం:14లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను మంగళ వారము జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనుల్లో నాణ్యతపై ఏమాత్రం రాజీ పడకుండా,ప్రతి దశలో పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుక,మట్టిని లబ్ధిదారులకు అందజేయాలని అన్నారు. మున్సిపల్ స్థాయిలో మార్క్ అవుట్, బేస్‌మెంట్ స్థాయి పనులు వేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు .నిర్మాణపు పనులు త్వరగా పూర్తయ్యేలా లబ్దిదారులకు అవగాహ న కల్పించాలని అన్నారు.అధికారులు పూర్తయిన పనుల ఫోటోలను వెంటనే క్యాప్చర్ చేయాలని, లబ్దిదారులకు వెంటనే వారి ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు.

# వాల్మీకి మహర్షి జయంతి ఘనంగా నిర్వహించిన

**(శ్రీరంగాపూర్ అక్టోబర్ 7 (జనంసాక్షి):** శ్రీ రంగాపురం మండల కేంద్రంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.సంస్కృత ఆదికవి, శ్రీ రామాయణ మహా కావ్య రచయిత మహర్షి వాల్మీకి గారి జయంతి సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ అందరికి శుభాకాంక్షలు తెలిపారు.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ శ్రీ రామాయణాన్ని మహా కావ్యంగా మలిచి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహోన్నతులు మహర్షి వాల్మీకి అని కొనియాడారు.ప్రజా ప్రభుత్వం వాల్మీకి జయంతిని అధికారిక సాంస్కృతిక కార్యక్రమంగా నిర్వహిస్తోన్న విషయాన్ని ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామచందర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్ యాదవ్, శ్రీరంగాపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కుమ్మరి గోవిందు,మండల రైతు కమిటీ అధ్యక్షులు రాముడు, మండల కాంగ్రెస్ నాయకులు మదిలేటి,మహేష్ గౌడ్ శీను, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చందు వాల్మీకి సంఘం నాయకులు మహిళలు పాల్గొన్నారు.



# భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 7 (జనంసాక్షి):** భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్డీఓ,ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష జరిపారు .రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి,ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని,అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అలివేలు, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

# జడ్పిటిసిగా పోటీ చేసే అవకాశం కల్పించండి

- ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్



**ఉర్కొండ అక్టోబర్ 7, (జనంసాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసిగా పోటీ చేయడానికి బీఫామ్ ఇవ్వాలని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ను రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మాజీ సర్పంచ్ నిరంజన్ గౌడ్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. పార్టీ కొరకు గత కొన్ని సంవత్సరాలుగా నిబద్ధతగల కార్యకర్తగా పనిచేశానని, సర్పంపల్లి గ్రామానికి సర్పంచిగా ఎన్నికై ఎన్నో సేవా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించానని జడ్పిటిసిగా అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా వినతి పత్రంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం యువనాయకులు దివాకర్ గౌడ్ ,అరవింద్ గౌడ్, తాడెం చిన్న, శివకుమార్ తదితరులు ఉన్నారు.



## మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న ఆర్ఎస్ఎస్‌ను బహిష్కరించాలి

**చేర్యాల, అక్టోబర్ 07 (జనంసాక్షి) :** సనాతనం ముసుగులో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న ఆర్ఎస్ఎస్ ను బహిష్కరించాలని కెవిపిఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం చేర్యాల పట్టణ కేంద్రంలో ఆర్ఎస్ఎస్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. చేర్యాల మండలం గుర్జకుంట గ్రామంలో ప్రజాస్వామ్య వాదులతో కలిసి కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్య.కా.స మండల కార్యదర్శి బోయిని మల్లేశం, ప్రజా, సామాజిక సంఘాల నాయకులు, అలీం, మల్కని ఎల్లయ్య, కనకవ్వ, మెర్గోజు రాం ప్రసాద్, యాడారం బ్రమ్మయ్య రమేష్, తిరుపతి, రాజు, భాను, ప్రజాస్వామ్యవాదులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లంపల్లిలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

### జయంతోత్సవాలకు హాజరైన రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట అక్టోబర్ 7 (జనంసాక్షి):** ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా కొల్లంపల్లి గ్రామంలోని వాల్మీకి మహర్షి దేవాలయంలో సోమవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాల్మీకి మహర్షి చూపిన మార్గంలో యువతరం పయనించాలని సూచించారు. అనంతరం దేవాలయ నిర్వాహకులు, గ్రామస్థులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గుజ్జుల కృష్ణన్న, బుడ్డ నర్సింహ, బద్రి, మారుతి, పుల్లరి నరేష్, వాల్మీకి యువసేవ ప్రతినిధులతో పాటు ఫౌండేషన్ సభ్యులు రాఘవేందర్ గౌడ్, వై.సంతోష్, కరాటే అశోక్, ఎం.సంతోష్, వాచ్యానాయక్, బాలునాయక్, దశరథ్ నాయక్, మోహన్ నాయక్, చంద్యా నాయక్, శ్రీనివాస్, బాలునాయక్, బలరాం, మహిళలు పాల్గొన్నారు.

## మైనర్లు డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు



**వీపనగండ్ల అక్టోబర్ 8 (జనంసాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని గోపల్ దిన్నె గ్రామానికి చెందిన బోరెల్లి శ్రీనివాసులు కుమారుడు బోరెల్లి పవన్ వయసు 14 సంవత్సరాలు ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తుండగా స్థానిక ఎస్సై కే రాణి చట్టపరంగా కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైనర్లకు ఎవరైనా వాహనాలు ఇస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



**మల్దకల్ అక్టోబర్ 7 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం మహర్షి వాల్మీకి చిత్రపటానికి తహసిల్దార్ ఝాన్సీరాణి పూలమాలవేసి నివాళు లర్పించారు.ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కరీం,ఎమ్మార్ఐ మధు,ఏఆర్ ఐ మహేందర్, జూనియర్ పంచాయతీ ఆఫీసర్లు శీను,రంగన్న, సిబ్బంది చవాన్, బాబా,నాయకులు నరసింహారెడ్డి,సత్య రెడ్డితదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలి

### తహసిల్దార్ వరలక్ష్మి

**వీపనగండ్ల అక్టోబర్ 8 (జనంసాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా స్టేజి 1, స్టేజి 2, మరియు పి ఓ సర్పంచ్ ఎన్నికల కు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఎన్నికలు చాలా పారాదర్శకంగా జరగాలి అన్నారు.ఈ ఎన్నికలు చాలా క్లిష్టమైనవి సున్నితమైనవి అని అన్నార., ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఎన్నికల విధుల్లో విజయవంతం అయ్యేటట్టు చూడాలని అన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వరలక్ష్మి మాట్లాడుతూ వస్తున్న నూతన పరిణామాలను అర్థం చేసుకొని ఈ శిక్షణ ఉంటుంది అవగాహనతో ఎన్నికలు సజావుగా బాధ్యతతో నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ శిక్షణ నిర్వాహకులు జయంత్ రెడ్డి, జితేందర్ గౌడ్, జరిగే ఎన్నికలపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం వివరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నరసింహ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్పిలు వెంకటేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఖర్గేను పరామర్శించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల, అక్టోబర్ 7 (జనంసాక్షి):** అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను మంగళవారం బెంగళూర్ లో మర్యాదపూర్వకంగా కలిసిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పరామర్శించారు. రాష్ట్ర మంత్రులతో కలిసి ఖర్గేను ఆయన నివాసంలో కలిసిన అనిరుధ్ రెడ్డి ఖర్గే పూర్తిగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు.

## మారుతున్న సమాజం.. ఎటుపోతుందో రాజకీయం

### పార్టీలు మారినవారికి తగిన గుణపాఠమే..

**మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 7 (జనంసాక్షి) :** నాడు ఒక పార్టీ, నేడు ఒక పార్టీ అన్న చందంగా మారుతున్న కొల్చారం మండల రాజకీయ పరిస్థితులను చూసి కొల్చారం మండలం వివిధ గ్రామాల ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. పెద్ద పెద్ద రాజకీయ నాయకులు పార్టీలు మారితే మా ఇండ్లలోకి వచ్చి ఎలా ఓట్లు అడుగుతారో వారికే అర్థం కావాలని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఓట్లేసి గెలిపించేది మేము, పార్టీలు మారేది వాళ్లు అసలు ఎవరిని పిచ్చోలు చేస్తారు ఈ రాజకీయ నాయకులు, వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీలు మారిన నాయకులకు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని వివిధ గ్రామాల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మామూలు ప్రజలు పార్టీలు మారితే తప్పు అని అంటారు, కానీ పెద్ద పెద్ద రాజకీయ నాయకులు పార్టీలు మారితే వారి పరిస్థితి ఏమిటి.? పార్టీలు మారిన వారికి ఓటర్లు తగిన గుణపాఠం చెప్తామని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

**పార్టీలు మారిన వారికి తగిన గుణపాఠమే ఓటర్లు..?**

నిన్న మొన్నటి వరకు ఒక పార్టీలో ఉండి.. వారు చెప్పిన మీటింగ్లకు తీసుకెళ్లి ఎంతో కొంత చాయో నీళ్లు తాపీ మమ్ములను వాడుకున్నారు. ఇప్పుడు పార్టీలు మారిన వారిని ఏం చేయాలి అని వివిధ గ్రామాల ప్రజలు పార్టీలు మారిన రాజకీయ నాయకులను ప్రశ్నిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మారిన నాయకులు ప్రజలకు ఏమని మాట ఇస్తారో... మళ్లీ పార్టీ మారము.. అంటారా లేక... ఓట్లు వేసినంక గెలిచి మళ్ళీ పార్టీ మారతారా... అనే కోణంలో కొల్చారం మండలం ప్రజలు పార్టీలు మారుతున్న రాజకీయ నాయకుల పై తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని అంటున్నారు. ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మొద్దు.. అర్థం కాక ప్రజలను పిచ్చోళ్ళని చేస్తున్నారని అంటున్నారు. వారికి పార్టీలు మారాలని తప్ప ప్రజల సమస్యలు వారికి పట్టవా , గ్రామాల అభివృద్ధి చేయాలని వారికి తెలియదా? ఏం ముఖం పెట్టుకొని మళ్లీ ప్రజల ముందుకు వస్తారో వేచి చూడాల్సిందే..?

## కల్వకుంట్లలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



**మానవపాడు, అక్టోబర్ 7 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండల పరిధిలోని కలుకుంట్ల గ్రామంలో, ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు మంగళవారం ఉదయం నుంచి పూజలు నిర్వహించి వాల్మీకి కుల సంఘాల సభ్యులు కలిసి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా ప్రజల మధ్య ఊరేగించారు.



## దాడి చేసిన లాయర్‌ను శిక్షించాలి

**వీపనగండ్ల, అక్టోబర్ 8 (జనంసాక్షి) :** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడిని ఖండిస్తూ వీపనగండ్ల మండల గోవర్ధనగిరి గ్రామంలో గ్రామీణ వ్యవసాయ పేదల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. గ్రామీణ వ్యవసాయ పేదల సంఘం జిల్లా నాయకులు మహబూబ్ పాషా ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకొని నిందితుడ్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎల్ఐసి వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు ధర్గేష్, పడిగెన్న, షాజహన్, కిషోర్, బోరెల్లి కురుమయ్య, హనుమంతు, బోరెల్లి రాముడు, అంబేద్కర్ యువజన ప్రకాష్, మిద్దె రాముడు మిద్దె రాముడు,చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



## చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడిని ఖండిస్తూ నిరసన

**రాజోలి, అక్టోబర్ 7 (జనంసాక్షి) :** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి సిజెఐ బిఆర్ గవాయ్ పైనే ఓ మతోన్మాది షూ విసిరే ప్రయత్నం చేయడం హేయమైన చర్య అని ఆర్ఎస్పి టీం మండల అధ్యక్షులు వెంకటేష్ అన్నారు. బరితెగించిన మతోన్మాది రాకేష్ కిశోర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం రాజోలి మండల కేంద్రంలోని ఆర్ఎస్ టీం అధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ..సోమవారం ఉదయం కేసు విచారణ సమయంలో డయాస్ వద్దకు వెళ్లిన న్యాయవాది రాకేష్ కిశోర్ ఒక్కసారిగా తన షూ తీసి సిజెఐపైకి విసిరే ప్రయత్నం చేయడం రాజ్యాంగ వ్యవస్థకు అవమానకరమన్నారు. భారత చరిత్రలో ఇది చీకటి రోజు అన్నారు. సనాతనం పేరుతో జరిగే దాడులను భారత సమాజం సహించదన్నారు. ఈ కార్యక్రమంలో హనోక్, రాజు, విజయ్, భాస్కర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రామాయణాన్ని రచించిన ఆదికవి మహర్షి వాల్మీకి

### కౌన్సిలర్ చైతన్య గౌడ్

**జడ్చర్ల, అక్టోబర్ 7 (జనంసాక్షి) :** రామాయణాన్ని రచించిన ఆదికవి మహర్షి వాల్మీకి, ఆయన రచించిన రామాయణం నిత్య నూతన గ్రంథం, ఆయన చూపిన సత్యం, ధర్మం, న్యాయ మార్గం ప్రతి మనిషి జీవనానికి మార్గదర్శకమని కౌన్సిలర్ చైతన్య గౌడ్ అన్నారు. వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు వాల్మీకి నగర్ లో వాల్మీకి యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి కౌన్సిలర్ చైతన్య గౌడ్, వాల్మీకి సంఘం నాయకులు పరమటయ్య పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ పురాణ రచయితలు భగవత్ సమానులని, భగవంతుడే వాల్మీకి మహర్షిగా జన్మించి పురాణములను రచించారని, అవి విశ్వ మానవ సౌభ్రాతృత్వమును చాటుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, మల్లేష్, వెంకటేష్, వేణు, రాము, రాజు, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే విజయుడును కలిసిన పలువురు



**మానవపాడు, అక్టోబర్ 7 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ను మర్యాదపూర్వకంగా కలిసిన అలంపూర్ మండలం లింగనవాయి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాంపోగు ఆంజనేయులు, రాంపోగు నారాయణ, వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ చిన్నస్వామి, రైతు సంఘం అధ్యక్షుడు చిన్నయ్య, మరియు జయరాముడు, రవీంద్ర గౌడ్, శంకర్, సిద్ధు, దిలీప్, రఘు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేతో పలు విషయాలు చర్చించుకోవడం జరిగిందన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి



**వెల్దండ అక్టోబర్ 07 (జనంసాక్షి) :** వెల్దండ మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొమ్ము యాకోబు అనారోగ్యంతో మృతి చెందారు. లింగారెడ్డిపల్లి మాజీ ఉప సర్పంచ్ అలీ బాయ్ ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి లింగారెడ్డి పల్లి గ్రామానికి వెళ్లి కొమ్ము యాకోబు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అన్ని విధాలుగా ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పరామర్శించినవారిలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా, మనీలా, సంజీవ్ కుమార్ యాదవ్, వెల్దండ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి, వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, బృంగి ఆనంద్, సురేందర్ రెడ్డి, నారాయణ, రాజు, శేఖర్ తదితరులు ఉన్నారు.

# పెబ్బేరు సంత స్థలానికి శాశ్వత పరిష్కారం చూపాలి

**30 పడకల ఆసుపత్రి నిర్మాణం త్వరితగతిన ప్రారంభించాలి**

**రోడ్ల విస్తరణ పనులు పూర్తి చేయాలి**

**వనపర్తి గడ్డపై జడ్పీ చైర్మన్ పీఠం మాదే...**

**బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**

**శ్రీరంగాపూర్, అక్టోబర్ 7 (జనంసాక్షి) :** పెబ్బేరు పట్టణం గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిన తరువాత చాలా సమస్యలతో సతమతమవుతుందని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం పెబ్బేరు పట్టణంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.పెబ్బేరు సంత ద్వారా వారానికి రూ.6.36 లక్షల మేర వచ్చే ఆదాయం ద్వారా పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టేవారని, సంత స్థలం వివాదం కోర్టు పరిధిలో ఉండటంతో పట్టణ అభివృద్ధి కుంటుపడిందన్నారు.ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సంత స్థలానికి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.నాలుగు నెలల క్రితం పెబ్బేరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 30 పడకల ఆసుపత్రి కోసం ఎమ్మెల్యే మేఘారెడ్డి శంకుస్థాపన చేశారు కాని సదరు కాంట్రాక్టరు ఇప్పటిదాకా నిర్మాణ పనులు మొదలుపెట్టలేదని, ఎన్నో ఏళ్లుగా తీరని కలగా ఉన్న 30 పడకల ఆసుపత్రికి కాంగ్రెస్ ప్రభుత్వం మోక్షం కల్పించినా నిర్మాణానికి నోచుకోవడం లేదని, కనుక ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి పెబ్బేరు సమీప మండలాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించేలా చూడాలని కోరారు.పెబ్బేరు పట్టణంలో రెండేళ్ల కిందట ప్రారంభించిన వనపర్తి రోడ్డు విస్తరణ పనులు నేటికీ పూర్తికాకపోవడం శోచనీయమని, అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా నిధులు పుష్కలంగా ఉన్నా కొందరు పలుకుబడి ఉన్న ఇళ్ల యజమానులు తమఇళ్లనుతొలగించుకోకపోవడంతో వారితో అధికారులు గట్టిగా మాట్లాడలేక రోడ్డు విస్తరణ పనులను నిలిపివేశారని, ఒకవైపు మాత్రమే వేసి మరోవైపు వేయలేకపోతున్నారన్నారని, స్థానికఎమ్మెల్యే, జిల్లా కలెక్టరు వెంటనే స్పందించి పనులను ప్రారంభించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ జీవో ఇచ్చిందని, అది కోర్టులో కేసు నడుస్తోందని, కోర్టు తీర్పు ఏదైనా సరే బీసీలకు 42% రిజర్వేషన్ మాత్రం తొలగిస్తే బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని, ఈసారి వనపర్తి గడ్డపై జడ్పీ పీఠాన్ని కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, ఆర్థిక విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఆస్కని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ చైతన్య కార్యక్రమాలు




**మల్దకల్ అక్టోబర్ 7 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా కార్యదర్శి జి నరసింహులుఆధ్వర్యంలో అక్టోబర్ 1 నుంచి 16వరకు పలు చైతన్య కార్యక్రమాలు జరుగుతున్నాయి.ప్రతిరోజు జిల్లాలో ఉన్న వివిధ గ్రామాలలో ప్రపంచ ఆహార దినోత్సవం కాదు ప్రపంచ ఆకలి దినోత్సవంగా ప్రకటించాలని సంబంధించిన 16 రోజులు కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ప్రతిరోజు కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈకార్యక్రమం సునీత, గోవిందు, సరోజమ్మ, విమలమ్మ, ప్రమీల, తిరుమలేష్, గోవిందు, రాముడు, లక్ష్మన్న, వెంకటేశు, రాజు, నరసయ్య, గోపాలు పాల్గొన్నారు.

## తాహసిల్దార్ ఎదుట ఇద్దరు బైండోవర్

**ఊర్కొండ, అక్టోబర్ 7 (జనంసాక్షి) :** స్థానిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని మాదారం గ్రామానికి చెందిన శేరిబాబా, బొమ్మరాజు పల్లి గ్రామానికి చెందిన చలమల శ్రీశైలం గౌడ్ లను మంగళవారం మైండ్ ఓవర్ చేసినట్లు ఎస్సై కృష్ణదేవ తెలిపారు ఈ సందర్భంగా తాహసిల్దార్ యూసుఫ్ అలీ ఎదుట వారిద్దరిని హాజరుపరిచి బైండోవర్ చేయడం జరిగిందని వారి సొంత పూచీకత్తుపై విడుదలయ్యారని ఎస్సై కృష్ణదేవ తెలియజేశారు.

## స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ

**జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి**



**వెల్దండ అక్టోబర్ 07 ( జనంసాక్షి) :** వెల్దండ మండలంలోని జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలలో బిజెపి పార్టీ నుంచి పోటీ చేస్తుందని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు యాదగిరి అధ్యక్షతన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ జెడ్ పి టి సి, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యులకు స్థానాల అన్నిటికీ బిజెపి బలపరిచిన అభ్యర్థులు పోటీలో ఉండాలని అందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు సిద్ధంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా కేంద్రంలో బిజెపి చేపట్టిన ప్రజా రంజక పథకాలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చర్చించాలని, దీనికి ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలని, గ్రామస్థాయి నుంచి ప్రజాప్రతినిధిగా ఎన్నికైతే అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో అధికారం చేపట్టవొచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కండే హరిప్రసాద్, బిజెపి నాయకులు ఎన్నం శేఖర్ రెడ్డి, బండల రామచంద్రారెడ్డి, జూలూరి బాలస్వామి, రవికుమార్, పెద్దయ్య గౌడ్, పరమేష్ గౌడ్, జగదీష్,దేవేందర్, ముంగల్ శెట్టి లాలూ ప్రసాద్, గంగోజు రాజు చారి, తవిటి జంగయ్య ముదిరాజ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈఓ రమేష్ కుమార్

**చారకొండ అక్టోబర్ 07 (జనంసాక్షి) :** మండల పరిధిలోని జూపల్లి గ్రామంలోని పాఠశాలను మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు.పాఠశాలలో ఉన్న తరగతి గదులను,పాఠశాల పరిసరాలను,వంట గదులను తనిఖీ చేశారు.అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని కూడా పరిశీలించారు.ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థులకు పుస్తక పఠనంపై ఆసక్తిని పెంచేలా ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన అన్నారు.తరగతి గదిలో విద్యార్థులకు గణిత సబ్జెక్టు పై బోధన చేసి విద్యార్థులకు గణితంలో మెలకువలను నేర్పించారు.గణితం పై ఆసక్తిని పెంచేలా ఉపాధ్యాయులు ప్రయోగాత్మకంగా బోధన పద్ధతులు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**వెల్దండ అక్టోబర్ 07 (జనంసాక్షి) :** వెల్దండ మండలం లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కొమ్ము యాకోబు మృతి చెందాడు. లింగారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ మల్లెపాకుల సోమయ్య మాజీ వార్డ్ మెంబర్ వడ్లకొండ మల్లేష్ మరియు టిఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ,,తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి రూపాయలు 5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ వెంకటేష్ మాట్లాడారు. కుటుంబానికి అండగా ఉండి అన్ని విధాల ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లెపాకుల సోమయ్య, మాజీ వార్డ్ మెంబర్ వడ్లకొండ మల్లేష్ ,దానయ్య, బాధగొని అల్లాజి ,ఎగిరిశెట్టి అల్లా జి,పచ్చిపాల రమేష్ ,జావేద్ ,శేఖర్ ,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## హత్య కేసులో ముగ్గురు నిందితుల రిమాండ్

**చిన్న శంకరంపేట అక్టోబర్ 7(జనం సాక్షి)** పాత కక్షలతో వ్యక్తి దారుణ హత్యకు పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ మంగళవారం రామాయంపేట సర్కిల్ కార్యాలయంలో స్థానిక విలేకరుల సమావేశంలో తెలిపారు. సోమవారం చిన్న శంకరంపేట మండలం శాలిపేట గ్రామంలో ఉప్పరి యాదగిరి హత్యకు గురయ్యారు. దీంతో విచారణ చేపట్టగా మృతుడు గ్రామంలో బంధువుల గొడవలే హత్య కారణమని నిర్ధారించినట్లు తెలిపారు. దొంగతనం కేసులో ఇరికించడం వేధింపులే హత్యకు దారితీసాయని తెలిపారు. ఉప్పరి శ్యామలు, రాములు, ఎల్లం, అనే ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరాజా గౌడ్ ఉన్నారు.

## భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ సేవలు హర్షణీయం

### జిల్లా అదనపు(రెవెన్యూ)కలెక్టర్ పి.అమరేందర్



**నాగర్‌కర్నూల్, అక్టోబర్ 7 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించడంలో, పోషకాహార కిట్టులను అందించడంలో ముఖ్యపాత్ర వహిస్తున్న భవిష్య భారత్ స్వచ్ఛంద సేవలు చాలా హర్షనీయమని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి. అమరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదరపు కలెక్టర్ మాట్లాడుతూ, గత ఆరు నెలల నుండి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఆర్థిక సహకారంతో భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన మొబైల్ ఎక్స్రే యంత్రం ద్వారా గ్రామాలలో క్షయ అనుమానితులకు ఎక్స్రే పరీక్షలు నిర్వహిస్తున్నారని, గుర్తించిన క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రతినెల పోషకాహార కిట్టును అందిస్తున్నారని తెలియజేశారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో కళ్ళే పరీక్ష సి బి నాట్ యంత్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలను పర్యవేక్షించడానికి ముంబై నుండి వచ్చిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ప్రతినిధి అశ్లేష మిశ్రా కు జ్ఞాపికను అందజేసి ప్రశంస పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్, క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రాజశేఖర్, ఏపిఓ మిన్హాజ్, డి పి ఓ రేనయ్య,భవిష్య భారత్ రాష్ట్ర డిప్యూటీ మేనేజర్ హనుమాన్, జిల్లా మేనేజర్ సజ్జత్ అలీ, దిశ కార్యక్రమ ప్రతినిధులు సాయికుమార్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ మార్గం చూపిన జ్ఞాని వాల్మీకి మహర్షి

### జడ్పీ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి



**వనపర్తి బ్యూరో అక్టోబర్ 7 (జనంసాక్షి) :** ప్రజలకు ధర్మ మార్గం చూపిన జ్ఞాని, వాల్మీకి మహర్షి అని, వనపర్తి జెడ్పి మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పరిషత్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి, హాజరై మాట్లాడుతూ రామాయణ మహాకావ్యాన్ని ప్రపంచానికి అందించిన మహర్షి వాల్మీకి బోధించిన సత్యం, ధర్మం, భక్తి మార్గాలు నేటికీ మనకు మార్గదర్శకమనిపేర్కొన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి జిల్లా కోశాధికారి వండారు కుమారస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు వారణాసి కల్పన సీనియర్ నాయకులు అక్కల రామన్ గౌడ్ శ్రీమతి సుమిత్రమ్మ జిల్లా ఉపాధ్యక్షులు భశెట్టి శ్రీను శ్రీమతి పద్మమ్మ కార్యదర్శులు జంగం సురేందర్ కాటమోని కృష్ణ గౌడ్ జిల్లా నాయకులు బోయిల్ల రాము దాసరాజు ప్రవీణ్ సూగురు రాములు రాయన్న సాగర్ యువ మోర్చా పట్టణ అధ్యక్షులు ఎద్దుల రాజు పట్టణ ప్రధాన కార్యదర్శి అరవింద్ నవీన్ కోశాధికారి శ్రీకాంత్ పవన్ చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల బైపాస్ రోడ్డు నిర్మాణానికి డీపీఆర్

### బైపాస్ రోడ్డు మంజూరుకు మార్గం సుగమం.. ఈ ఏడాది బడ్జెట్‌లో నిధులు మంజూరు చేస్తామన్న కేంద్రం

### ఎమ్మెల్యేకు లేఖ రాసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ.. ఫలిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రయత్నం

**జడ్చర్ల, అక్టోబర్ 7 (జనంసాక్షి):** జాతీయ రహదారి నెంబర్ 167 విస్తరణతో పాటుగా జడ్చర్ల బైపాస్ నిర్మాణాని డీపీఆర్ రూపొందించాల్సిందిగా కన్సల్టెన్సీకి ఆదేశించామని, వీటి నిర్మాణానికి అవసరమైన నిధులను ఈ ఏడాది బడ్జెట్ లోనే కేటాస్తామని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖామంత్రి నితిన్ గడ్కరీ తెలిపారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు నితిన్ గడ్కరీ తనకు లేఖ రాశారని వెల్లడించారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గత మే నెలలో రాష్ట్ర పర్యటనకు వచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి లతో షాద్ నగర్ ప్రాంతంలో ఆయనను కలిసి జడ్చర్ల బైపాస్ రోడ్డు నిర్మాణ ఆవశ్యకతను గురించి తెలిపి, జడ్చర్లకు బైపాస్ రోడ్డు మంజూరు చేయాలంటూ వినతి పత్రాన్ని సమర్పించిన విషయం తెలిసిందే. ఇటీవలే మరోసారి ఢిల్లీలో కూడా ఈ విషయంగా గడ్కరీతో కలిసి జడ్చర్ల బైపాస్ రోడ్డు గురించి చర్చించారు. ఈ సందర్భంగా జడ్చర్ల పట్టణం మీదుగా హైదరాబాద్, బెంగుళూరు జాతీయ రహదారి నెం. 44, రాయచూరు, కోదాడ జాతీయ



రహదారి నెం.167 పట్టణం మధ్యలో నుంచి వెళుతుండటంతో రోజూ వేల సంఖ్యలో వాహనాలు జడ్చర్ల మీదుగా రాకపోకలు సాగిస్తుండటంతో ట్రాఫిక్ తీవ్రంగా ఉంటుందని, దీనివల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని గడ్కరీకి వివరించానని మంగళవారం మీడియాకు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గుర్తు చేశారు. దీనితో పాటుగా హైదరాబాద్ తర్వాత అంతటి స్థాయిలో పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న జడ్చర్లకు బైపాస్ రోడ్డు అత్యవసరమని అందుకే వెంటనే బైపాస్ మంజూరు చేయాలని కోరగా ఈ విషయంగా గడ్కరీ అప్పట్లోనే సానుకూలంగా స్పందించారని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలోనే నితిన్ గడ్కరీ తనకు అధికారికంగా లేఖ రాశారని, అందులో 167 వ నెంబర్ జాతీర రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరించడానికి, అలాగే జడ్చర్ల బైపాస్ రోడ్డుకు సంబంధించిన పనులపై అధ్యయనం చేసి డీపీఆర్ (డిటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) ను రూపొందించడానికి కన్సల్టెంట్ ను నియమించడం జరిగిందని, వారి నుంచి డీపీఆర్ వచ్చిన తర్వాత, ఈ పనులను చేపట్టడానికి ఈ ఏడాది బడ్జెట్లోనే నిధులు కేటాయిస్తామని గడ్కరీ స్పష్టం చేశారని వివరించారు. దీంతో జడ్చర్ల బైపాస్ నిర్మాణానికి మార్గం సుగమమైయిందని అభిప్రాయపడ్డారు. జడ్చర్ల బైపాస్ నిర్మాణంతో జడ్చర్ల పట్టణం మరింత విస్తరించడంతో పాటుగా పట్టణ ప్రగతి కూడా పరుగులు పెడుతుందని అభిప్రాయపడ్డారు. జడ్చర్ల బైపాస్ రోడ్డు మంజూరు కోసం తనకు ఎంతగానో సహకరిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తనతో పాటుగా రోడ్డు మంజూరుకు కృషి చేస్తున్న ఎంపీ డీకే అరుణ, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తదితరులకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# అనుమతి లేకుండా సభలు సమావేశాలు నిర్వహించరాదు

### తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి

**తూప్రాన్ అక్టోబర్ 7(జనంసాక్షి):** స్థానిక ఎన్నికలు పూర్తయ్యేంతవరకు ఎన్నికల కోడ్ అమలులోకి ఉంటుందని తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి తెలిపారు. “స్థానిక సంస్థల ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ మరియు ఎన్నికల సిరా వినియోగం పై అవగాహన” ఆర్.డి.ఓ జయ చంద్రారెడ్డి. కార్యక్రమంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే ఎంపీటీసీ మరియు జెడ్పిటిసి ఎన్నికలు 23.10.2025 మరియు 27.10.2025 తేదీల్లో, అలాగే గ్రామ పంచాయతీ ఎన్నికలు 31.10.2025, 04.11.2025, మరియు 08.11.2025 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ ఎన్నికల నేపథ్యంలో తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయంలో తూప్రాన్ ఆర్‌డిఓ, గ్రామపంచాయతీ సెక్రటరీలకు అవగాహన



మరియు శిక్షణ కార్యక్రమం లో ఆర్డీవో జయచంద్ర రెడ్డి మాట్లాడారు. భారత రాజ్యాంగంలోని 243 కె ఆర్టికల్ ప్రకారం ఎన్నికలకు అనుసరించాల్సిన ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ఎన్నికల సిబ్బంది పాటించాల్సిన మార్గదర్శకాల గురించి వివరించారు ఈ ఎన్నికల ప్రవర్తన నియమావళిని రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తేదీ నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు అమలులో ఉంటుందని, ఈ సమయంలో ఏ పార్టీ గాని అభ్యర్థిగాని అనుమతి పొందకుండా ఊరేగిపులు, బహిరంగ సమావేశాలు,లౌడ్ స్పీకర్ల వాడకాన్ని నిర్వహించరాదని తెలియజేశారు. అలాగే ఏ పార్టీ లేదా అభ్యర్థి కూడా వివిధ జాతుల, కులాల, మతాల, భాషల మధ్య విభేదాలను సృష్టించే కార్యకలాపాలలో పాల్గొనరాదని తెలిపారు. ఓటు వేసే వ్యక్తులు తప్ప రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన చెల్లుబాటు అయ్యే అనుమతి పత్రం లేకుండా పోలింగ్ కేంద్రాలలోకి ఏ వ్యక్తి కూడా ప్రవేశించరాదని, పోలింగ్ దేకు 48 గంటల ముందే ప్రచారాన్ని నిలిపివేయాలని, అభ్యర్థులు, పోలింగ్ సిబ్బంది తప్పనిసరిగా ఐడి కార్డు ధరించాలని తెలిపారు. ముఖ్యంగా మల్టిపుల్ ఓటింగ్ ను నిరోధించడానికి ఎన్నికల సిరా ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికలలో ప్రతి ఒక్కరికి ఎడమ చేతి చూపుడు వేలికి గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఎడమ చేతి మధ్య వేలికి వేయాలని వివరిస్తూ, అధికారులు మరియు అభ్యర్థులు బాధ్యతను గుర్తించాలని తెలియజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### సమావేశంలో మాజీమంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి

**ఉర్కొండ అక్టోబర్ 07 ( జనంసాక్షి ) :** ప్రస్తుతం జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయడంకా మోగించి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని బిఆర్ఎస్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మంగళ వారం రోజు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని అన్నారు.ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై అబద్ధపు ప్రచారాలు చేస్తూ పూటగడుపుతున్నారని ప్రభుత్వం ఏర్పడి సుమారుగా రెండు సంవత్సరాలు గడుస్తున్న అభివృద్ధి మాత్రం శూన్యమని అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో ఉర్కొండ మండలంలోని సర్పంచ్,ఎంపీటీసీ,వార్డ్ మెంబర్లలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ అభ్యర్థులుకు మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీలు,420 హామీలని ఇచ్చి అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిన



కాంగ్రెస్ ప్రభుత్వాన్ని"కాంగ్రెస్ బాకీ కార్డు"తో ప్రతి ఇంటింటికి ప్రచారం చేసి ప్రజలకు గుర్తు చేసి రాబోయే స్థానిక ఎన్నికల సత్తా చాటాలని అన్నారు.ప్రతి ఒక్కరు సహకరించి బిఆర్ఎస్ పార్టీని గెలిపించి పూర్వ వైభవం తేవాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వీరారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర , జిల్లా,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.